ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం

వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

బులెటిన్ నెం. XXXVI/42/2025

రాష్ట్ర రైతాంగానికి

వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

తేది: 28.05.2025 (బుధవారం) నుండి 01.06.2025 (ఆదివారం) వరకు

గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)

భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.

**గత మూడు రోజుల వాతావరణం:**

**గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ భారీ భారీ వర్షాలు మరియు చాలా చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 31 నుండి 37 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 22 నుండి 27 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.**

**రాబోవు ఐదు రోజుల వాతావరణ విశ్లేషణ (ఈరోజు మధ్యాహ్నం 1300 గంటల ఆధారంగా):**

**హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో చాలా చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 29 నుండి 38 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 23 నుండి 29 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.**

**హెచ్చరిక:**

మొదటి రోజు: **భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలలో అక్కడక్కడ కురిసే సూచనలున్నాయి.**

**ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 40-50 కి.మీ.) వేగంతో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలలో అక్కడక్కడ వీచే అవకాశం ఉంది.**

రెండవ రోజు: **భారీ నుంచి అతి భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జనగాం, సిద్ధిపేట జిల్లాలలో అక్కడక్కడ కురిసే సూచనలున్నాయి.**

**భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాలలో అక్కడక్కడ కురిసే సూచనలున్నాయి.**

**ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 40-50 కి.మీ.) వేగంతో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలలో అక్కడక్కడ వీచే అవకాశం ఉంది.**

ముడవ రోజు: **భారీ నుంచి అతి భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలలో అక్కడక్కడ కురిసే సూచనలున్నాయి.**

**భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్ జిల్లాలలో అక్కడక్కడ కురిసే సూచనలున్నాయి.**

**ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 40-50 కి.మీ.) వేగంతో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలలో అక్కడక్కడ వీచే అవకాశం ఉంది.**

నాల్గవ రోజు: **ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 40-50 కి.మీ.) వేగంతో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలలో అక్కడక్కడ వీచే అవకాశం ఉంది.**

ఐదోవ రోజు: **ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 40-50 కి.మీ.) వేగంతో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలలో అక్కడక్కడ వీచే అవకాశం ఉంది.**

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

- నైరుతి ఋతుపవనాలు రాష్ట్రంలోకి  మే 26వ తేదీన ప్రవేశించాయి.
- నైరుతి ఋతుపవనాలు రాష్ట్రంలోనికి ప్రవేశించిన తరువాత ఒక వారం వ్యవధిలో తేలిక పాటి నేలల్లో 50 నుంచి 60 మి.మీ. మరియు బరువు నేలలో 60 నుంచి 75 మి.మీ వర్షపాతం నమోదైన తరువాత లేదా నేల 15-20 సెం.మీ. లోతు నేల తడిచిన తరువాతనే రైతులు వర్షాధార పంటలైన ప్రత్తి, సోయాచిక్కుడు, మొక్కజొన్న, జొన్న, కంది, పెసర మొదలగు పంటలను విత్తుకోవాలి.
- వర్షాధారపు పంటలను సరైన సమయంలో విత్తుకోడానికి విత్తనాలు, ఎరువులు మరియు పురుగు మందులు సేకరించుకోవాలి.
- రాష్ట్రంలో అక్కడక్కడ ఉరుములు మరియు మెరుపులతో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నందున రైతులు చెట్ల క్రింద నిలబడరాదు మరియు పశువులు, గొర్రెలు, మేకలను చెట్ల క్రింద ఉంచరాదు.
- ఉరుములు మరియు మెరుపులతో కూడిన వర్ష సూచనలున్నందున రైతులు విద్యుత్ స్థంబాలు, విద్యుత్ తీగలు మరియు చెరువులు, నీటి కుంటలకు దూరంగా ఉండవలెను
- తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నందున కోసిన పంటలను (వరి, మొక్కజొన్న, పెసర, మినుము, జొన్న, ప్రొద్దుతిరుగుడు, నువ్వులు మొదలగు పంటలు) ముందు జాగ్రత్తగా సురక్షిత ప్రాంతానికి తరలించవలెను.  మార్కెట్ కు తరలించిన దాన్యం తడవకుండా టార్పాలిన్ తో కప్పి వుంచవలెను.
- వర్షాలు కురిసే సూచనలున్నందున మామిడి మరియు కూరగాయ పంటలను కోసుకొని మార్కెట్ కు తరలించవలెను.
- వర్ష సూచనలున్నందున తాత్కాలికంగా పురుగు మందుల పిచికారి చేయడం వాయిదా వేసుకోవాలి.
- ప్రస్తుతం కురుస్తున్న వర్షాలను ఉపయోగించుకొని వరి సాగు చేసే రైతులు పచ్చిరొట్ట పైరును (జనుము, జిలుగ, పెసర, పిల్లి పెసర, ఉలవలు మొదలైన) విత్తుకోవాలి.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి